:: "సుందరకాండ పఠనం" - ప్రారంభంలో - శ్రీ రామదాసు కీర్తన :: (10.08.2020)

**01.** పల్లవి : రామజోగి మందు కొనరే ! ఓ జనులారా !
రామజోగి మందు కొనరే !! !! రామజోగి !!

**02.** అనుపల్లవి : రామజోగి మందు మీరు ప్రేమతో భుజియించరయ్యా !
కామ క్రోధములనెల్ల కడకు పారద్రోలేమందు !! !! రామజోగి !!

**03.** చరణం : మదమత్సర లోభములను మాటలో నిలిపేటి మందు !
గుదిగొన్న కర్మములను గూడక యెడదోలు మందు !! !! రామజోగి !!

**04.** చరణం : కాటుక కొండల వంటి కర్మము లెడబాపే మందు !
సాటిలేని జగమునందు స్వామి రామజోగి మందు !! !! రామజోగి !!

**05.** చరణం : కోటి ధనము లిత్తునని కొన్నను దొరకని మందు !
సాటిలేని భాగవతులు స్మరణచేసి తలచు మందు !! !! రామజోగి !!

**06.** చరణం : వాదుకు చెప్పిన గాని వారి పాపములు గొట్టి !
ముదముతోనే మోక్షమిచ్చే ముద్దు రామజోగి మందు !! !! రామజోగి !!

**07.** చరణం : ముదముతో భద్రాద్రి యందు ముక్తిని పొందించే మందు !
సదయుడైన రామదాసు సద్భక్తితో గొలిచే మందు !! !! రామజోగి !!

\- - -